# ఓటింగ్ యంత్రాల కేటాయింపు

ఆసిఫాబాద్ టౌన్, అక్టోబర్ 20: అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల్లో భాగంగా జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను ర్యాండమైజేషన్‌లో భాగంగా కేటాయిస్తామని కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఆర్డీవో సురేశ్‌తో కలిసి శాసనసభ ఎన్నికల్లో భాగంగా మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భారత ఎన్నికల సంఘం ఆదేశాలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాలకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలు, వీవీ ప్యాట్లను కేటాయిస్తామని, 25 శాతం బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, 40 శాతం వీవీ ప్యాట్లను రిజర్వులో కేటాయిస్తామన్నారు. ఈ ప్రక్రియ అంతా వీడియో చిత్రీకరణ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


ర్యాండమైజేషన్‌లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను కేటాయిస్తున్న కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు


సర్‌సిల్క్ కాలనీలోని దుర్గాదేవీ పూజలో ఎమ్మెల్యే కోనప్ప దంపతులు

## ప్రత్యేక పూజలు.. అన్నదానాలు

కాగజ్‌నగర్, అక్టోబర్ 20: కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ కాలనీలోని దుర్గాదేవీ మాతకు సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, సతీమణి కోనేరు రమాదేవీలు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. వివిధ కాలనీ భక్తులతో కలిసి ఎమ్మెల్యే దంపతులు ప్రత్యే పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ భక్తులు, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

- దహెగాం,అక్టోబర్20: మండల కేంద్రంలోని ఆలయంలో శుక్రవారం కుంకుమ పూజలు నిర్వహించారు.శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా దర్గాదేవీకి భక్తులు కుంకుమ పూజలు చేయగా వేదపండితులు శాస్త్రోక్తంగా పూలజలను చేశారు. భక్తులు మంళహారతులతో ఆలయానికి వెళ్లి పూజల్లో పాల్గొన్నారు. అదేవిధంగా భక్తులకు అన్నదానం నిర్వహిచారు.
- రెబ్బెన, అక్టోబర్ 20 : మండలంలోని పలు గ్రామాల్లో శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేకపూజలు చేశారు. ఇందిరానగర్ ఆలయంలోని అమ్మవారు శుక్రవారం సరస్వతిదేవీ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం, నైవేద్యా లు, పట్టు వస్త్రాలు, సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు దేవర వినోద్ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి అన్నదానం ఏర్పాటు చేశారు.
- లింగాపూర్.అక్టోబర్ 20: దేవీ శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని మండల కేంద్రంలో ప్రతిష్టించిన దుర్గామాత మండపం వద్ద శుక్రవారం భక్తులు కుంకుమార్చన పూజలు చేశారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారుఈ కార్యక్రమంలో అర్చకులు భీంరావు,జాద్ రమేశ్,శివలాల్ నిర్వాహుకులు,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుడిపై కేసు

దహెగాం, అక్టోబర్20: ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాల్వా యి హరీశ్‌బాబుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సనత్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన పకారం.. రిటర్నింగ్ అధికారి అనుమతులు లేకుండా గురువారం మండలంలోని కోత్మీర్‌లో పబ్లిక్ మీటింగ్ నిర్వహించారని ఎన్నిల కోడ్ ఉల్లంఘనలో భాగంగా ఆయనపై కేసు నమోదు చేసిటనట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం


బోదంపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కౌటాల, అక్టోబర్ 20: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్పకు మద్దతుగా బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఆదె వసంత్‌రావుతో పాటు పలువురు మండల నాయకులు మండలంలోని బోదంపల్లి గ్రామంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, లబ్ధి పొందిన వారి వివరాలతో ప్రజలకు తెలియచేశారు. ఎమ్మెల్యేగా కోనేరు కోనప్ప గెలుపొందిన తర్వాత మండలం అభివృద్ధి చెందిన తీరు, కోనప్పతో అతని కుటుంబీకుల సేవా పనితీరును ప్రజలకు వివరించారు. మన గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే తప్పకుండా బీఆర్‌ఎస్ అభ్యర్థి కోనేరు కోనప్పను అధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు గట్టయ్యా, మధుకర్, నాందేవ్, అశోక్, తదితరులు ఉన్నారు..

## గుడుంబా విక్రయిస్తే సమాచారం ఇవ్వాలి

ఆసిఫాబాద్‌టౌన్,అక్టోబర్ 20 : జిల్లాలో అక్రమ మద్యం, గుడుంబా విక్రయిస్తున్న వారి సమాచారం ఇవ్వాలని జిల్లా ప్రోహిబిషన్,ఎక్సైజ్ శాఖ అధికారి జ్యోతికిరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర శాసనసభా ఎన్నికలు నిర్వహణ సన్నద్ధంలో భాగంగా జిల్లా ప్రోహిబిషన్,ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అక్రమ మద్యాన్ని నివారించేందుకు ఫొన్ నంబర్లను ఏర్పాటు చేశామన్నారు. అక్రమ మద్యానికి సంబంధించి సమాచారం గాని లేదా ఫిర్యాదులు ఇవ్వడానికి కింద తెలిపిన ఫొన్ నంబర్లను ఉపయోగించాలని కోరారు. జిల్లా ప్రోహిబిషన్,ఎక్సైజ్ శాఖ అధికారి కార్యాలయం 08733293933, ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఆసిఫాబాద్ కార్యాలయం 8712658783,జిల్లా ప్రోహిబిషన్,ఎక్సైజ్ కాగజ్‌నగర్ కార్యాలయం 8712658784 నంబర్లకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి



ఓటుహక్కుపై ర్యాలీ నిర్వహిస్తున్న తహసీల్దార్ కవిత, ఎంపీడీవో రాజేశ్వర్‌గౌడ్

దహెగాం, అక్టోబర్ 20 : ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తహసీల్దార్ కవిత, ఎంపీడీవో రాజేశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. ఎంపీడీవో రాజేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని అంగడి బజారులో ర్యాలీ నిర్వహించి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన యువత ఎవరైనా ఓటరుగా నమోదు చేసుకోకుంటే ఈ నెల 31లోగా నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఓటు ఒక ప్రాంతంలో ఉండి మరో ప్రాం తంలో నివాసం ఉంటే వారు నివాసం ఉండే ప్రాంతానికి కూడా ఓటును మార్చుకునే అవకాశం ఉందని తెలిపారు. నవంబర్31న జరుగునున్న ఎన్నికల్లో తమ ఓటును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ లలిత,ఆర్ఐ నాందేవ్, ఐకేపీ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నగదు, మద్యం స్వాధీనం

సిర్పూర్(టీ), అక్టోబర్ 20 : మండలంలోని వెంకట్రావ్‌పేట్ అంతరాష్ట్ర చెక్‌పోస్టు వద్ద తనిఖీల్లో భాగంగా చత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి చెందిన సంజయ్ గరామి ఏటువంటి ఆధారాలు లేకుం డా రూ. 1లక్ష, 50వేల నగదును పోలీ సులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో ఎస్ఐ రమేశ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న నగదుతో సీఐ సాధిక్ పాషా, ఎస్ఐ రమేశ్

- **ఎక్సైజ్ అధికారుల దాడులు**

కాగజ్‌నగర్, అక్టోబర్ 20: కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో ఎక్సైజ్ అధికారులు శుక్రవారం దాడు లు నిర్వహించారు. ఎక్సైజ్ జిల్లా అధికారి జ్యోతి కిరణ్ ఆదేశాలతో అక్రమ మద్యం, నాటుసారా తయారి, అమ్మకం దారులపై దాడు లు నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో 20 కేసులు నమోదు చేసి 12 మం దిని అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ మంగమ్మా తెలిపారు. అంతేకాకుండ 145లీటర్ల నాటుసారా, 11 లీటర్ల దేశీదారు, 16 లీటర్ల మద్యం, 40 కేజీల ఆలం, మూడు వాహనాలను స్వాధీనం చేసుకుని, 3700 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు తెలిపారు.

- **అక్రమ మద్యం అమ్మితే చర్యలు**

ఆసిఫాబాద్‌టౌన్,అక్టోబర్ 20: అక్రమ మద్యం అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఆసిఫాబాద్ ఎక్సైజ్ సీఐ మోసిన్ అలీ అన్నారు. మండలంలోని బాబాపూర్‌లో శుక్రవారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పట్టుబడిన 400 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేయడంతో పాటు రూ.49,702 విలువ గల అక్రమ మద్యం అమ్ముతూ పట్టుబడిన వ్యక్తిని బైండోవర్ చేసి కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజయ లక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ ధర్మ ప్రకాశ్, కానిస్టేబుళ్లు సురేశ్, దిలీఫ్,కిరణ్, మహేశ్ తదితరులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

- **ముమ్మరంగా వాహనాల తనిఖీలు**

వాంకిడి, అక్టోబర్ 20 : ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని చెక్‌పోస్టు జాతీయ ప్రధాన రహదారిపై పోలీసులు శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణ వైపు వచ్చే వాహనాలను ఆపి క్షుణ్ణంగా సోదాలు చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటివారైనా సరే చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమంగా నగదు, మద్యం తరలిస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని ఎస్ఐ కోరారు.

## పునాగూడలో వైద్యశిబిరం


వాంకిడి: పునాగూడ గిరిజన గ్రామంలో రక్త పరీక్షలు చేస్తున్న వైద్యులు

వాంకిడి,అక్టోబర్ 20: మండలంలోని పునాగూడ గిరిజన గ్రామంలో శుక్రవారం వాంకిడి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి, జ్వరం వస్తున్న వారికి రక్తపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్య విస్తరణ అధికారి పి.రవిదాస్ మాట్లాడుతూ.. ఫ్రైడే డ్రైడేలో భాగంగా గ్రామంలో లార్వా ఉన్న ప్రదేశాల్లో యాంటీ లార్వా మెసర్స్ తెమిఫోస్ పిచికారీ చేశామన్నారు.గ్రామాల ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది భగవంత్ దాస్, పుష్పలత, చంద్రశేఖర్, ఆశ వర్కర్ గంగుబాయి తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

బెజ్జూర్, అక్టోబర్ 20: రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు కొంద్ర జగ్గాగౌడ్ తల్లి దశదిన కర్మ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప పాల్గొని కుటుంబీకులకు సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని జగ్గా గౌడ్ నివాసంలో ఆయన తల్లి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి అండగా ఉంటానని ఆయన కుటుంబీలకు ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు సిడం సకారాం, మాజీ చైర్మన్ వెంకన్న, కో ఆప్షన్ సభ్యుడు బషరత్ ఖాన్, సర్పంచ్ పోర్తెటి రవి, నాయకులు రాజారాం, సతీశ్ కమార్, జావీద్ అలీ, వడ్డెపల్లి శ్రీనివాస్, మహేశ్, రామకృష్ణ పాల్గొన్నారు.

## వర్షం కోసం గ్రామస్తుల పూజలు


కౌటాల: గ్రామ దేవతలకు జలాభిషేకాలు చేసేందుకు వెళ్తున్న మహిళలు

కౌటాల, అక్టోబర్ 20: గత నెల రోజులుగా వర్షాలు లేకపోవడంతో మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పంటలు ఎండుతున్నాయి. భూమి బీటలు వారి పంట పొలాలన్ని వాలిపోతున్నాయి. దీంతో చేసేది ఏమీలేక ప్రజలంతా దేవుళ్లపైనే భారం మోపుతూ మొక్కులు తీర్చుకుంటున్నారు. మండలంలోని కన్నెపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామస్తులు, భజనలు, భక్తి పాటలతో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి జలాభిషేకాలు చేశారు. గ్రామ దేవతలు తమను కాచి పాడిపంటలు, పిల్లా పాపలను సల్లంగా చూడాలని వారు మొక్కులు తీర్చుకున్నారు.